Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 206 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 25 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## ఎయిమ్స్‌లో న్యూక్లియర్ మెడిసిన్ విభాగంలో అధునాతన స్పెక్ట్-సిటి సౌకర్యం, హై-డోస్ థెరపీ వార్డు ప్రారంభం






**మంగళగిరి, (రాజధాని వార్తలు):** ఎయిమ్స్ మంగళగిరి, న్యూక్లియర్ మెడిసిన్ విభాగంలో అధునాతన స్పెక్ట్-సిటి సౌకర్యం మరియు హై-డోస్ థెరపీ వార్డును ప్రారంభించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ (డా.) అహంతేమ్ శాంతా సింగ్ చేతుల మీదుగా, ఎయిమ్స్ మంగళగిరి మంగళవారం న్యూక్లియర్ మెడిసిన్ విభాగంలో అత్యాధునిక గామా కెమెరా (స్పెక్ట్-సిటి) మరియు హై-డోస్ థెరపీ వార్డును ప్రారంభించడంతో, రోగుల సంరక్షణను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. కొత్తగా ఏర్పాటు చేసిన గామా కెమెరా (స్పెక్ట్-సిటి) అనేది ఒక ఉన్నత స్థాయి డయాగ్నస్టిక్ ఇమేజింగ్ సిస్టమ్. ఇది వివిధ అవయవాల ఫంక్షనల్ ఇమేజింగ్‌ను సాధ్యం చేస్తుంది. ఈ అత్యాధునిక సాంకేతికత 30కి పైగా రకాల స్కాన్‌ల ద్వారా వ్యాధిని ముందుగానే, కచ్చితంగా గుర్తించడంలో సహాయపడుతుంది. తద్వారా సకాలంలో వైద్య జోక్యం చేసుకోవడానికి మరియు మెరుగైన క్లినికల్ ఫలితాలను సాధించడానికి వీలవుతుంది. సుమారు రూ. 10 కోట్ల వ్యయంతో సమకూర్చుకున్న అధునాతన పరికరాలు ఉన్నప్పటికీ, ఈ సంస్థ సమానమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి దృఢంగా కట్టుబడి ఉంది.

అన్ని సామాజిక-ఆర్థిక నేప థ్యాల రోగులకు అందుబాటులో ఉండేలా, డయాగ్నస్టిక్ స్కాన్‌ల ధరను సాధారణంగా 150 నుండి 1500 వరకు అత్యంత సరసమైనదిగా ఉంచారు. దీనికి అదనంగా, ముఖ్యంగా థైరాయిడ్ క్యాన్సర్ ఉన్న రోగుల కోసం అధునాతన రేడియోన్యూక్లైడ్ థెరపీని అందించడానికి ఒక హై-డోస్ థెరపీ వార్డును ప్రారంభించారు. ఈ సౌకర్యం వ్యాధి తిరోగమన రేట్లను తగ్గించడంలో మరియు దీర్ఘకాలిక రోగ నివారణను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా, కార్యనిర్వాహక సంచాలకులు మాట్లాడుతూ, ఈ అధునాతన సౌకర్యాల ప్రారం భోత్సవం సరసమైన, అందుబాటులో ఉండే మరియు నాణ్యమైన తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని నొక్కి చెప్పారు. ముఖ్యం గా ఈ ప్రాంతంలోని వెనుకబడిన వర్గాల ప్రజల కోసం, అధునా తన రోగ నిర్ధారణ మరియు చికిత్సలో ఉన్న అంతరాలను పూడ్చడానికి సంస్థ యొక్క నిబద్ధతను ఈ చొరవ ప్రతిబింబిస్తుందని ఆయన హైలైట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, సరసమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో, న్యూక్లియర్ మెడిసిన్ విభాగం ఇప్పుడు PET-CT, SPECT-CT మరియు అధిక-మోతాదు రేడియోన్యూక్లైడ్ థెరపీతో సహా సమగ్ర రోగ నిర్ధారణ మరియు చికిత్సా సేవలను అందించడానికి పూర్తిగా సన్నద్ధమైంది. ఈ ప్రారంభోత్సవం తృతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో మరియు ఈ ప్రాంతంలో అధునాతన న్యూక్లియర్ మెడిసిన్ సేవలకు ప్రాప్యతను విస్తరించడంలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తుంది.

## జల్ జీవన్ మిషన్ 2.౦ పై కేంద్రంతో ఏపి ప్రభుత్వం ఎంఓయూ



**అమరావతి, (రాజధాని వార్తలు):** జల్‌జీవన్ మిషన్ 2.0పై కేంద్ర ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనేది జల్ జీవన్ మిషన్ 2.0 లక్ష్యం. ఢిల్లీలో జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ ద్వారా ముఖ్య మంత్రి చంద్రబాబు, వర్చువల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. 2028 డిసెంబర్ నాటికి ‘హర్ ఘర్ జల్’ సాకారం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఓయూ చేసుకున్నాయి. జేజేఎంను 2028 వరకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. సేవలు, ప్రజల భాగస్వామ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. జల్ జీవన్ మిషన్ కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం: సీఆర్ పాటిల్**

జల్ జీవన్ మిషన్ 2.0లో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం అనంతరం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు జల్ జీవన్ మిషన్ 2.0కు అనుమతులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీతో ఈ విషయంపై సంప్రదించారని తెలిపారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం మొదటి దశలో 16 కోట్ల మంది గృహాలకు కొళాయిలు ఇచ్చామని ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టులో జరిగిన కొన్ని లోపాలను సవరించి నిర్వహణ కూడా చేపడుతున్నామని వివరించారు. మరో 3 కోట్ల ఇళ్లకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సి ఉందని తెలిపారు. 2024 కంటే ముందు మంజూరైన పథకానికి అనుగుణంగానే ఈ మిషన్ పొడిగించినట్లు వెల్లడించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు చర్యలు చేపట్టామని సీఆర్ పాటిల్ పేర్కొన్నారు.

## పారిశ్రామిక రంగంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ది చారిత్రాత్మక ఘట్టం

**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాది మందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



## ఎస్ఆర్ఎం, ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ నడుమ ఎంవోయూ

### - హాజరైన కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ రఘు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ నడుమ వ్యూహాత్మక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) జరిగింది. మంగళవారం యూనివర్సిటీలో డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ అండ్ ప్రొఫెషనల్ స్టడీస్ (డీప్స్) ఆధ్వర్యంలో జరిగిన ఎంవోయూ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ రఘు హాజరయ్యారు. విద్యార్థుల్లో ప్రజా నాయకత్వంతో పాటు సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ను అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా రెండు సంస్థల మధ్య ఎంవోయూ జరిగినట్లు డాక్టర్ శ్రీనివాస్ రఘు పేర్కొన్నారు. ప్రస్తుతం 23 పబ్లిక్ సెక్టార్లతో కలిసి పని చేస్తున్న ఏపీ పీపీ ఎనర్జీ, ఇండస్ట్రీ మేనేజ్మెంట్‌తో పాటు నైపుణ్య శిక్షణ, కెరీర్ డెవలప్మెంట్ కోర్సుల నిర్వహణలో ముందు వరుసలో ఉందన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీతో కలసి ఉపయుక్తమైన నిర్ణయాలు తీసుకుని ఎంవోయూ లక్ష్యాలను అధిగమించడం జరుగుతుందన్నారు. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ యూనివర్సిటీ ప్రత్యేకత, అభివృద్ధి, బోధనా పద్ధతులు, విద్యార్థులకు అందుబాటులో ఉంచిన కోర్సులు గురించి వివరించారు. అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఏపీపీసీ డైరక్టర్ జనరల్ శ్రీనివాస రఘులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీప్స్ డైరక్టర్ వెంకటేశ్వరన్ రామమూర్తి, అసోసియేట్ డైరెక్టర్ దువ్వూరి సత్యనారాయణ, యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ సీవీ టోమి, హెచ్‌ఆర్ డైరెక్టర్ ఐజక్ సామల, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ మేజర్ జనరల్ గురుప్రీత్ సింగ్, ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ ఇన్చార్జి కుర్రా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ “షౌకత్ హెచ్ మహమ్మద్ (63) అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్



**విజయవాడ, (రాజధాని వార్తలు):** సీనియర్ జర్నలిస్ట్ “షౌకత్ హెచ్ మహమ్మద్ (63) అకాల మరణం పట్ల సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ దిగ్భ్రాంతి, తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో స్వల్ప అనారోగ్యంతో, చికిత్స పొందుతూ షౌకత్ మంగళవారం తుది శ్వాస విడిచారని ఆయన ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తాను ఒక మంచి మిత్రుడిని, విలువైన సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విశాఖకు చెందిన “షౌకత్” దక్కన్ క్రానికల్ డెస్క్ జర్నలిస్టుగా 1985లో జర్నలిజంలో ప్రవేశించారని ఆయన గుర్తు చేసుకున్నారు. షౌకత్ ఇండియన్ ఎక్స్ ప్రెస్, టైమ్స్ ఆఫ్ ఇండియా, ఎకనామిక్ టైమ్స్ వంటి వివిధ వార్తా పత్రికల్లో పనిచేశారు. హైద్రాబాద్‌లోని దక్కన్ క్రానికల్‌లో బిజినెస్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు మళయాల మనోరమ గ్రూప్ కు చెందిన “ది వీక్”కు తమిళనాడు ప్రతినిధిగా కొన్ని సంవత్సరాలు పని చేశారు. ఈ మధ్యకాలంలోనే, కొన్ని సంవత్సరాలు “టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్”లో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత విజయవాడలో టైమ్స్ ఆఫ్ ఇండియా స్పెషల్ కరెస్పాండెంట్‌గా కొన్ని సంవత్సరాలు పని చేశారు. అదే ఆయన ఆఖరి ఎస్సైన్మెంట్. విరివిగా చదివే అలవాటు ఉన్న షౌకత్ బిజినెస్ జర్నలిజంలో తనదైన ముద్ర వేశారు. వృత్తి నియమాలను తుచ తప్పక పాటించిన షౌకత్ నిబద్ధత కలిగిన జర్నలిస్టు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

# మాట తప్పని మంత్రి : కాపు భవన్ ఆధునీకరణకు మరో కోటి రూపాయల సొంత నిధులు

**- కలెక్టర్‌కి కోటి రూపాయల చెక్కును అందించిన అల్లుడు పునీత్**

**- జూలై నాటికి కాపు భవన్ సిద్ధం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కాపులకిచ్చిన మాటను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు మంత్రి నారాయణ నిలబెట్టుకున్నారు. కాపు భవన్ ఆధునీకరణకు కోటి రూపాయల విరాళం ఇచ్చారు. చెక్కును మంత్రి అల్లుడు పునీత్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు అందచేశారు. రెండు విడతల్లో రెండు కోట్లు ఇచ్చిన మంత్రికి కాపు భవన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తున్న మంత్రి నారాయణ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. కాపు భవన్ ఆధునీకరణ కోసం ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధుల నుండి రెండవ విడతగా రూ. 1 కోటి విరాళాన్ని ప్రకటించారు. మంగళవారం మంత్రి అల్లుడు పునీత్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి కోటి రూపాయల చెక్కును అందజేశారు. గతంలోనే కాపు భవన్ అభివృద్ధి కోసం కోటి రూపాయల సొంత నిధులు ఇచ్చిన మంత్రి, ఇప్పుడు మళ్ళీ కోటి రూపాయలు కేటాయించడంపై కాపులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ మంత్రి నారాయణ అందించిన ఈ నిధులతో వచ్చే జులై నాటికే కాపు భవన్ ఆధునీకరణ పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. తమ అభ్యర్థనను మన్నించి, ఇచ్చిన మాట ప్రకారం మొత్తం రూ. 2 కోట్లు కేటాయించినందుకు కాపు భవన్ కమిటీ సభ్యులు మంత్రి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..కలెక్టర్ హిమాన్షు శుక్లా, మంత్రి అల్లుడు పునీత్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపుఫ్ భవన్ నాయకులు గాదిరాజు అశోక్, పోతరాజు శ్రీనివాస్, అనిల్ కుమార్, గునుకుల కిషోర్, భూపతి విజయ కుమార్, పసుపర్తి కిషోర్ కుమార్, శంఖవరపు శ్రీహరి, సూరిశెట్టి గాయత్రి, వనమాల గోవింద రావు, పులి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, ఉస్మాన్ సాహెబ్ పేట రామాలయ ఛైర్మెన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి నారాయణ

**అమరావతి, (రాజధాని వార్తలు):** సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి నారాయణ. సమావేశానికి హాజరైన ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, సింగపూర్ అధికారులు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా పలువురు ఏపీ మంత్రు లకు అడ్మినిస్ట్రేషన్, గవర్నెన్స్‌పై ట్రైనింగ్ ఇవ్వనున్న సింగపూర్ ప్రభుత్వం. మున్సిపల్ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సింగపూర్ బృందానికి వివరించిన మంత్రి నారాయణ. సీఎం చంద్రబాబు నాయకత్వంలో విజన్ 2047 లక్ష్యంగా మున్సిపల్ శాఖ చేపట్టిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను వివరించిన మంత్రి. ఆయా శాఖలకు సింగపూర్‌లో అమలు



చేస్తున్న ఉత్తమ పద్ధతులపై ఏపీ మంత్రులకు శిక్షణ ఇవ్వనున్న సింగపూర్ ప్రభుత్వం.

# నూకాలమ్మ దేవస్థానానికి 15 వేల మంది భక్తులు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి దేవస్థానానికి ఆదివారం 15 వేల మంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న జాతర మహోత్సవాల్లో భాగంగా మొదటి ఆదివారం ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పాల్గొన్నారు. భక్తుల తాకిడికి అనుకూలంగా ఆలయ అధికారి, దేవదయ శాఖ సహాయ కమిషనర్ బొమ్మన రాంబాబు చౌదరి, ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల దర్శనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా క్యూలైన్లో వాలంటీర్లు సేవలను అందించారు. అలాగే ఆలయంలోనూ గ్రామంలోనూ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్పై వి మౌనిక ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఆలయా నికి విచ్చేసిన ఆలయ అధికారులు ప్రత్యేక ప్రసాదాలు, త్రాగునీరు, చంటి పిల్లలకు పాలు, రొట్టెలు, బిస్కెట్లు వంటి వసతులు కల్పించారు. ఈ పూజల్లో ఆలయ చైర్మన్ నల్ల సత్యనారాయణ, ధర్మకర్తలు, గ్రామ నాయకులు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# “రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధనే ధ్యేయం - వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు”





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తో సమావేశమై రాయలసీమ ఎత్తిపోతల పథకం గురించి చర్చించిన పలు జిల్లాల పార్టీ అధ్యక్షులు, కాకాణి గోవర్ధన్ రెడ్డి అనంత వెంకట్రామిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, ఉషశ్రీ చరణ్ తోపాటు శైలజనాథ్, సతీష్ కుమార్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, పుట్టా శివ శంకర్ పలువురు రైతు సంఘాల నాయకులు, తదితరులు. రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనే ధ్యేయంగా పనిచేయాలి. రాయలసీమ ఎత్తిపోతల పథకం దాదాపు పూర్తికావస్తున్న నేపథ్యంలో చంద్రబాబు మోకాలు అడ్డడం అన్యాయం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు విని చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి తీరని ద్రోహం తలపెట్టాడు. కర్ణాటక రాష్ట్రం ఒక పక్క ఆల్మట్టి ఎత్తు పెంచుతూ నిర్ణయం తీసుకుని ముందుకు వెళుతున్న నేపథ్యంలో ఆంధ్రా ప్రాంతానికి తీవ్రమైన సాగునీటి కొరత రాబోతుంది. తెలంగాణ రాష్ట్రం శ్రీశైలం జలాశయం నుండి 800 అడుగుల దిగువ భాగం నుండే రోజుకు 8 టీఎంసీల నీరు తరలించుకుపోతుంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే శ్రీశైలం జలాశయాన్ని నిబంధనలు అతిక్రమించి వినియోగించుకునే విధంగా గతంలో తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు నిర్మించింది. చంద్రబాబు తిరిగి 2024లో ముఖ్యమంత్రి కాగానే రేవంత్ రెడ్డి మాటలు విని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అట్టకెక్కించేశాడు. రాయలసీమ ఎత్తిపోతల పథకం యొక్క ప్రాధాన్యతను రైతులకు, ప్రజలకు వివరించి, ప్రభుత్వంపై పోరాటం చేద్దాం. జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకుని, రైతాంగానికి సాగునీటి కోసం, ప్రజానీకానికి త్రాగు నీటి కోసం, ఉత్పన్నం కానున్న కష్టనష్టాల గురించి వివరిద్దాం. రాయలసీమ లిఫ్ట్ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు, కలిసి వచ్చే అన్ని పార్టీలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, పౌరహక్కుల నేతలు, రైతు సంఘం నాయకులు, అందరితో కలిసి ఉద్యమిద్దాం. రాయలసీమ ఎత్తిపోతల సాధనే ధ్యేయంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, తిరిగి ప్రారంభించే వరకు పోరాడుదాం. చంద్రబాబు మెడలు వంచైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సాధించి, రాయలసీమ ప్రాంతంతో పాటు, నెల్లూరు, దక్షిణ ప్రకాశం ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు, అందించేందుకు సన్నద్ధం కావాలి.

జగన్మోహన్ రెడ్డి రోజుకు రెండు టీఎంసీల చొప్పున రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లిఫ్ట్ ద్వారా నీరం దించాలనే లక్ష్యంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శ్రీకారం చుట్టారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారం భించి, దాదాపు పూర్తవుతున్న పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని, రైతుల ప్రయోజనాలు విస్మరించి, చంద్ర బాబు, రేవంత్ రెడ్డి మాటలు విని అర్ధాంతరంగా ఆపివేయడం దుర్మార్గం. రైతులు, ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అనైతిక పాలనను గుర్తించి, ఎదిరించేందుకు సిద్ధపడాలి. భవిష్యత్ కార్యాచరణలో యువకులు, విద్యార్థులను కూడా భాగస్వాములను చేసి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా గ్రామ, గ్రామాన రాయలసీమ ఎత్తిపోతల పథకం యొక్క ప్రాధాన్యతను వివరించి, రైతులు, ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దాం.

# డీప్ ఓషన్ మిషన్ డైరెక్టర్, ఎన్ఐఓటి బృందం వీఎస్‌యూ సందర్శన - విద్యార్థులకు ఫెలోషిప్‌ల పంపిణీ









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యు), నెల్లూరులో ప్రతిష్టాత్మక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డీప్ ఓషన్ మిషన్, భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి చెందిన మిషన్ డైరెక్టర్ డా.ఎం.వి.రమణ మూర్తి, అలాగే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటి), చెన్నై నుండి ప్రొఫెసర్ బాలాజీ రామకృష్ణన్ మరియు డా. వినీత్ కుమార్, సైంటిస్ట్–ఇ, ఎన్ఐఓటి & ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏఎంఓ ఎస్‌బి పాల్గొన్నారు. ఈ సందర్భంగా MoES-DOM-NIOT ప్రాయోజిత కార్యక్రమం కింద ఎంఎస్సీ మెరైన్ బయాలజీ విద్యార్థులకు ఫెలోషిప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు మరియు అధ్యాపకులతో పరస్పర చర్చలు జరిపి, సముద్ర విజ్ఞానంలో విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని అభినందించారు. డా.ఎం.వి. రమణ మూర్తి మాట్లాడుతూ, డీప్ ఓషన్ మిషన్ ద్వారా భారతదేశం సముద్ర అన్వేషణ, వనరుల వినియోగం మరియు స్థిరమైన అభివృద్ధిలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ బాలాజీ రామకృష్ణన్ మరియు డా. వినీత్ కుమార్ విద్యార్థులు సముద్ర శాస్త్రాల్లో పరిశోధన, ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, గౌరవ ఉపకులపతి, వీఎస్‌యూ, అతిథులను ఆహ్వానించి, భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ మరియు ఎన్ఐఓటి సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫెలోషిప్‌లను అధికారికంగా అందజేసి, వారిని ఉన్నత విద్య మరియు పరిశోధనలో ముందుకు సాగేందుకు ప్రోత్సహించారు. మెరైన్ బయాలజీ విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరిగా అతిథులు, నిర్వాహకులు మరియు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది.

# ప్రపంచ వాతావరణ దినోత్సవంను జయప్రదం చేయండి

**- తీర ప్రాంతంలో రక్షణ వనాలు పెంచాలి - భూమికి పూర్వపు శోభను తీసుకు వద్దాం**

**- విస్తారంగా సామాజిక వనాలు పెంచాలి : గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రపంచ వాతావరణ దినోత్సవంను జయప్రదం చేయండి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా వీరెల్లి మండలం, రెడ్డివారిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగం జిల్లా సమన్వయకర్త శివ లక్ష్మి అధ్యక్షతన ప్రకృతి కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ తీరప్రాంతంలో రక్షణ వనాలు పెంచాలని కోరారు. ఇందుకుగాను ప్రధానంగా సరుగుడు, మొగలి, తీరంలో పెరిగే గడ్డి, మోర్నింగ్ గ్లోరి తదితర మైన మొక్కలు నాటి పెంచాలి అని కోరారు. భూమికి పూర్వపు శోభను తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. విస్తారంగా సామాజిక వనాలు పెంచాలని కోరారు. ఇందుకుగాను ప్రభుత్వంతో పాటు పారిశ్రామిక వర్గాలు స్పందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సమన్వయకర్త శివ లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వాతావరణ దినోత్సవం గురించి మాట్లాడుతూ నేటి వాతావరణ పరిశీలనలు (డేటా) భవిష్యత్తు తరాలను రక్షించడంలో ఎలా సహాయపడతాయో తెలియజేయడం అవసరం అన్నారు.

ఉపగ్రహాలు, రాడార్ వ్యవస్థలు, వాతావరణ కేంద్రాల వంటి సాంకేతికత ద్వారా ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం అవసరం అని వివరించారు. ప్రతి సంవత్సరం మార్చి 23న వరల్డ్ మెటీరియలాజికల్ ఆర్గనైజేషన్ దీనిని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జె వి రత్నం పిచ్చుకల పరిరక్షణ కోసం గూళ్ళు విద్యార్థుల చేత తయారు చేయించడం, పశుపక్ష్యాదుల కోసం వ్యర్థాలతో నీళ్ళు ఏర్పాటు చేయడం కోసం పాత్రలు తయారు చేయడం మీద శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన రాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పిడీఎస్‌యు కార్యాలయం 95వ భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కొసముపని చెయ్యాలని పిలిపునిచ్చారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం నెల్లూరు నగరంలోని పిడిఎస్యు కార్యాలయంలో భగత్‌సింగ్ ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం సునీల్ మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయసులోని ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత అని అన్నారు. వ్యక్తి లాల్ చిన్న వయసులోని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఉక్కిరి బిక్కిరి చేసిన భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్య వర్గానికి వ్యతిరేకంగా ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఎంతోమంది యువకులు విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించారు. వారిలో అగ్రగన్యులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజు సుఖదేవులు, 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదం వీరి ముగ్గురిని ఉరి తీసింది.




కనుక విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు డ్రగ్స్ మాఫియా మాయలో పడి చెడిపోకుండా భగత్ సింగ్‌లాంటి యువకుల స్ఫూర్తితో భారతీయుల యువకుల కోసం ఉద్యోగం కోసం, ఉచిత విద్య వైద్యం కోసం పోరాటాలు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కే షారుక్, నగర అధ్యక్షులు ఆసిర్, సిటీ కమిటీ సభ్యులు హర్ష మధు, లోహిత్, చరణ్, అరుణ్ సాయి చరణ్ పవన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# 141 బెటాలియన్‌లో ఘనంగా పౌర కార్యాచరణ కార్యక్రమం





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులో గల 141 బెటాలియన్‌లో పౌర కార్యాచరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 141 బెటలియాన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ అధ్యక్షతన జరిగింది. పౌర కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా 2025–26 సంవత్సరానికి గాను వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వీటిలో బేసిక్ కంప్యూటర్ కోర్సులు (డిసి ఎ/డేటా ఎంట్రీ), డిప్లొమా ఇన్ డెస్క్ టాప్ పబ్లిషింగ్ (డీటీపీ ) మరియు జీఎస్టీహొహొతో కూడిన ట్యాలీ అకౌంటింగ్ సాఫ్ట్వేర్ వంటివి ఉన్నాయి. కొవ్వొత్తుల తయారీ, అగరుబత్తి తయారీ, బార్ బెండింగ్ మరియు స్టీల్ ఫిక్సింగ్, డిటర్జెంట్ మరియు ఫినైల్ తయారీ మొదలైన వాటిలో శిక్షణ పొందారు.

శిక్షణ పొందిన 42 మంది అభ్యర్థులకు 141 బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ రితేష్ ఠాకూర్ పాల్గొన్న వారందరి కృషిని అభినందించి, స్వావలంబన మరియు సామాజిక–ఆర్థిక అభివృద్ధి కోసం తాము పొందిన నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి

## - సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన గజపతినగరంలో సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి వేడుకల సభ ఘనంగా జరిగింది భగత్ సింగ్ చిత్రపటానికి ముందుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి, కమిటీ సభ్యులు పి కోటి, సిఐటియు మండల నాయకులు బి కనకరాజు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వి లక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ కీలక భూమిక పోషించారని ఆమె కొనియాడారు. దేశం నుండి బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టాలని దృఢ సంకల్పంతో భగత్ సింగ్ స్వాతంత్ర్య పోరాటం చేశారని లక్ష్మి కొనియాడారు. పిన్న వయస్సు లోనే దేశం కోసం అసువులు బాసిన పోరాటయోధుడు భగత్ సింగ్ అని ఆమె అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ స్వాతంత్ర పోరాటంలో ఉరికంభం ఎక్కారని ఆమె అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో భగత్ సింగ్ వీరోచితమైన పోరాటంతో పాటు కార్మిక, కర్షక ఐక్యత, దోపిడీ, పీడనలేని సమాజం కోసం సోషలిజం స్థాపన కోసం పోరు సాగించాలని ఆమె అన్నారు. స్పష్టమైన సైద్ధాంతిక అవగాహనతో ప్రపంచ వ్యాప్తంగా కార్మిక పీడన దోపిడి నశించడానికి పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అని ఆమె కొనియాడారు. యావత్ జాతి మతసామరస్యంతో మెలగాలని భగత్ సింగ్ కోరుకున్నారు.



కానీ ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అమెరికా సామ్రాజ్య వాదం ప్రపంచాన్ని చిన్నభిన్నం చేస్తున్నది. అలాగే యువత దేశం కోసం త్యాగాలు చేయాలని భగత్ సింగ్ పిలుపునిచ్చారు, కానీ ప్రభుత్వాల వైఫల్యం వలన యువత చెడమార్గం పడుతుందని లక్ష్మి అన్నారు. డ్రగ్స్ బారిన పడి యువత నిర్వీర్యం అవుతుందని, ప్రభుత్వాలు డ్రగ్స్ పూర్తిగా నివారించే చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోవిందు, భాస్కర్ రావు, కృష్ణ, ఈశ్వరరావు, నాగరాజు, లక్ష్మి, పద్మావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

## - పీజీఆర్ఎస్‌కు 70 అర్జీలు - రెవిన్యూకి 18, ఇతర సమస్యలు 52 : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఆర్వో కె.హేమలత, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌లతో కలిసి హాజరై, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఇందులో 7 అర్జీలు అందగా, వాటిలో 18 రెవిన్యూ శాఖవి కాగా, ఇతర శాఖలకు చెందినవి 52 అందాయని అన్నారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందన్నారు. ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని అన్నారు. వివిధ శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఆ సమస్య పునరావృతం కాకుండా అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇతర సమస్యలు పాచిపెంట మండలం దిగువ మూటకూడు నుండి ఎగువ మూటకూడు వరకు సిసి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డి.ఆనంద కుమార్, గ్రామ ప్రజలు దరఖాస్తు అందజేశారు. జిల్లాలో వన్య ప్రాణుల సంరక్షణకు ఎటువంటి ఆదరణ లేకపోవడం వలన జంతువులు, అడవి పక్షులు అంతరించిపోతున్నాయని కురుపాం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన పి.లక్ష్మణరావు అర్జీ అందించారు. కురుపాం మండలం మామిడి మానుగూడ గ్రామానికి సురక్షిత మంచినీరు పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని గ్రామస్తులు కె.బాలరాజు కోరారు. సీతానగరం మండలం మరిపివలస గ్రామానికి చెందిన జి.చంద్రశేఖర్ 2020 సం.లో సి సి రోడ్ నిర్మాణ పనులకు సంబంధించిన బకాయిలు మంజూరు చేయాలని కోరారు. పాచిపెంట మండలం గరిసిగుడ్డి గ్రామ పంచాయతీ తాడివలస గ్రామానికి 3 కి.మీ బి.టి రోడ్, చీమిడివలస రెండు వీధులకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎం.రామస్వామి దరఖాస్తు అందజేశారు. గరుగుబిల్లి గ్రామంలో ఆశా వర్కర్ పోస్ట్ సెలక్షన్‌లో జరిగిన అవినీతి, అర్హత లేని అభ్యర్థి నియామకంపై తగు విచారణ జరపాలని గరుగుబిల్లికి చెందిన వి.నారాయణరావు ఫిర్యాదు చేశారు.

రెవిన్యూ సమస్యలు

తమ పూర్వీకుల నుండి సాగులో ఉన్న భూమిని (సర్వే నం. 18, వైశాల్యం 0.71 సెంట్లు) వేరొకరు ఆక్రమించుకున్నారని, ఆ భూమిని తిరిగి తమకు ఇప్పించాలని కోరుతూ కురుపాం మండలం మాడలంగి నుండి తిడ్డి కుబేరరావు దరఖాస్తు చేశారు. తమకు చెందిన పట్టా భూమిని (సర్వే నం. 33/27, 75 సెంట్లు) వేరే వ్యక్తులు ఆక్రమించి ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేసుకున్నారని, విచారణ జరిపి న్యాయం చేయాలని జియ్యమ్మవలస మండలం గవర్నపేట నుంచి మదు కిరియన్న ఫిర్యాదు చేశారు. తన భర్త (జోగయ్య) చనిపోవడంతో, ఇద్దరు పిల్లల పోషణ భారమైందని, సాగులో ఉన్న 'డి పట్టా' భూమిని (సర్వే నం. 97–2, 0.55 సెంట్లు) తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ పాచిపెంట మండలం పెనువలస నుంచి చెల్లూరు భాగ్యవతి దరఖాస్తు చేశారు. తోటపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల పరిహారం కింద గతంలో కేటాయించిన ప్లాట్ల స్థలంలో (ప్లాట్ నెం.138, 139, 124) వేరొకరు ఆక్రమణలు చేస్తున్నారని, తమకు కేటాయించిన ప్లాట్లను చూపించి స్వాధీనం చేయాలని పార్వతీపురం మండలం అడ్డాపుశీల నుంచి వెలమల సుబ్రహ్మణ్యం కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద ద్విచక్రవాహనంపై తరలిస్తున్న 7.4 కేజీల ఎండు గంజాయి పట్టివేత



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** ది.23-03-2026 తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్, ఇ ఎస్.కె.తిరుపతిల ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ. చావా శ్రీహరి రావు మరియు సిబ్బంది కలిసి భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం (నెంబర్ లేదు)ను ఆపి తనిఖీ చేయగా దానిలో 7.4 కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయిని ఏ1) బొడ్డు చందు, తండ్రి: యోగేంద్ర ప్రసాద్ R/O చేర్యాల (V & M) సిద్దిపేట (జిల్లా), ఏ2) కూరాకుల రోహిత్, తండ్రి శ్రీనివాస్ R/O చేర్యాల (V & M) సిద్దిపేట(జిల్లా)లు ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుండి చేర్యాలకు తరలిస్తూ పట్టుబడినారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని, 1 ద్విచక్ర వాహనం, 2 సెల్ ఫోన్లు మరియు 2 ముద్దాయిలను (వీటి మొత్తం విలువ రూ.4,90,000) భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించడమైనది. ఈ తనిఖీలలో కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీష్, విజయ్, వీరబాబులు పాల్గొన్నారు.

# ఘనంగా సిరమ్మ, ప్రదీప్ నాయుడుల వివాహ వార్షికోత్సవం

## - పైడితల్లి అమ్మవారు ఆలయంలో ప్రత్యేక పూజలు

## - డెఫ్ & డంబ్ స్కూల్లో పలు సేవా కార్యక్రమాలు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైస్సార్ సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు ఆధ్వర్యంలో చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, అభిమానులు, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయంలో సోమవారం సిరమ్మ, ప్రదీప్ నాయుడుల పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పేదలకు అమ్మవారి ప్రసాదంను పంపిణీ చేశారు. తదనంతరం నగరంలోని డెఫ ఁ డశీబ్ స్కూల్లో పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతులు చెరుకు, ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలి : వ్యవసాయ అధికారి కే.కిరణ్ కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రైతులు వ్యవసాయ పంటలపై కాకుండా, చెరుకు, ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి కే.కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని గంగచోళపెంట గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో చెరకు, ఉద్యానవన పంటల సాగు వైపు రైతులను మరల్చే కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల అభిప్రాయాలను ముఖాముఖి కార్యక్రమం ద్వారా వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యానవన పంటల సాగుపై ఆసక్తిగా ఉన్న చిన్న, సన్న కారు రైతులను గుర్తించి జిల్లా కలెక్టర్‌కి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 6000 ఎకరాల వ్యవసాయ పంటల సాగు నుంచి రైతులను ఉద్యాన పంటల సాగు వైపు మార్చే విధంగా జిల్లా కలెక్టర్ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. అలాగే 180 మీటర్లు లోపల ఉన్న రైతులు పొలాలు పరిశీలించి విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆ వివరాలను గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారికి సమర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం డి ఆర్ డి ఓ ద్వారా రైతులకు రాయితీపై బోర్ తవ్వించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తగ్గుతున్న చెరుకు పంటకు మరింత ప్రోత్సాహం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. నియోజకవర్గంలో 500 ఎకరాల, జిల్లాలో 2000 ఎకరాల వరకు చెరుకు పంట పండించే రైతులను గుర్తించామని, వారికి ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోని సంగమయ్య, కనకల మురళి, గౌరీ, మోహన్, రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 11 ఏళ్ల ఆస్తి వివాదానికి 'లీగల్ ఎయిడ్ క్లినిక్' ద్వారా మోక్షం



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, రూపాయి ఖర్చు లేకుండా మధ్యవర్తిత్వం ద్వారా న్యాయం పొందవచ్చని మన్యం జిల్లాలోని 'లీగల్ ఎయిడ్ క్లినిక్' మరోసారి నిరూపించిందని జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. గత 11 ఏళ్లుగా పరిష్కారం కాక నలుగుతున్న ఒక క్లిష్టమైన ఆస్తి వివాదాన్ని ఈ క్లినిక్ కేవలం ఒక్క రోజులోనే సామరస్యపూర్వకంగా పరిష్కరించి బాధితులకు ఊరటనిచ్చింది. హౌసింగ్ డిపార్ట్మెంట్‌లో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కటిక ఎల్లప్ప దొర 2015లో మరణించారు. ఆయనకు ఇద్దరు భార్యలు, పిల్లలు ఉన్నారు. ఆయన మరణానంతరం ఆస్తి పంపకాల విషయంలో ఇరువర్గాల మధ్య గత 11 ఏళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇరు కుటుంబాలు మానసికంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యాయి. బాధిత కుటుంబ సభ్యులు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఆశ్రయించి తమ విన్నపాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన న్యాయశాఖ సిబ్బంది మరియు అధికారులు కీలక పాత్ర పోషించి, ఇరు వర్గాలను ఒకే చోట చేర్చి సమస్య తీవ్రతను చర్చించారు. సివిల్ కోర్టులకు వెళ్తే అయ్యే ఖర్చు, సమయం వృధా గురించి వివరించి వారికి నచ్చజెప్పారు. ఇరు వర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో ఆస్తి వాటాలను ఖరారు చేసి, దశాబ్ద కాలానికి పైగా ఉన్న సమస్యకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. సివిల్ కోర్టులకు వెళ్లకుండా, మధ్యవర్తిత్వం ద్వారా లీగల్ ఎయిడ్ క్లినిక్‌లోనే సమస్యను పరిష్కరించుకోవడం చాలా సంతోషకరం. జిల్లాలోని రెవెన్యూ సమస్యలు లేదా ఇతర వ్యక్తిగత వివాదాలు ఉన్నవారు కోర్టుల పాలై ఆర్థికంగా నష్టపోకుండా, ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవర్ స్వప్న జగన్నాథ్, వివిధ మండలాల తహసిల్దార్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## కల్లోల కడలిలో అగ్రరాజ్యం!

యుద్ధ నేరస్థుడు స్వేచ్ఛగా తన దురాగతాలను మరింత తీవ్రంగా కొనసాగిస్తుండడం ఎంత విచారకరం! ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు గురించి నేను ప్రస్తావిస్తున్నాను. గాజాలో యుద్ధ నేరాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై 2024లో ఆయనకు వ్యతిరేకంగా అంతర్జాతీయ అరెస్ట్ వారంట్ ఒకటి జారీ అయింది. ఆ మేరకు నెతన్యాహును అరెస్ట్ చేసి ఉన్నట్టయితే ఇరాన్, లెబనాన్, గల్ఫ్, ఇజ్రాయెల్ ప్రజలకు నేటి దుస్థితి దాపురించి ఉండేది కాదు. ఇప్పుడు ఇరాన్‌కు వ్యతిరేకంగా పూర్తిస్థాయిలో యుద్ధానికి వెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను పురిగొల్పింది అతగాడే. జైలులో ఉండవలసిన నెతన్యాహు, దురహంకారి ట్రంప్ చూస్తుండగా మానవతకు వ్యతిరేకంగా మరిన్ని అమానుష నేరాలకు పాల్పడుతున్నాడు! ఈ యుద్ధంలోకి దిగేలా అమెరికాను తానే రెచ్చగొట్టానన్న అభియోగాలను నెతన్యాహు నిరాకరిస్తున్నారు. ఇరాన్ నుంచి ఇజ్రాయెల్‌కు ఎదురయ్యే అణుముప్పు గురించి ట్రంప్‌ను తాను ఒప్పించాల్సిన అవసరం రాలేదని, పరిస్థితిని ఆయనే అర్థం చేసుకుని సొంత చొరవతో వ్యవహరించారని నెతన్యాహు చెబుతున్నారు. అయితే నెతన్యాహు వాదనను జెనీవాలో అమెరికా--ఇరాన్‌ల మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన ఒమన్ విదేశాంగమంత్రి తిరస్కరించారు. చర్చలను వ్యతిరేకించిన నెతన్యాహు ప్రోద్బలంతోనే ట్రంప్ వాటికి స్వస్తి చెప్పి యుద్ధానికి ఆదేశించారని ఒమన్ మంత్రి స్పష్టం చేశారు. గత నెల చివరి రోజున అమెరికాతో కలిసి ఇరాన్‌కు వ్యతిరేకంగా సంయుక్త దాడులు ప్రారంభించిన తరువాత ఇజ్రాయెల్ యుద్ధ వ్యూహం తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనికచర్య ప్రారంభ లక్ష్యాలను దాటి విస్తృత, నిరంతర, స్వతంత్ర ఎత్తుగడలతో స్వంత అస్తిత్వాన్ని సముపార్జించుకున్నది. ఈ స్వతంత్ర వ్యూహంలో భాగంగానే ఇరాన్‌కు అత్యంత కీలకమైన సౌత్‌పార్స్ సహజవాయువు క్షేత్రంపై ఈ నెల 18న ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ దాడి గురించి తనకు ముందుగా తెలియదని డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సౌత్‌పార్స్ సహజవాయువు క్షేత్రంపై దాడి ఉదంతంతో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ లక్ష్యాల మధ్య అంతరం పెరుగుతోంది. ఇరాన్ ఆర్థిక, సైనిక, మౌలిక సదుపాయాలను పూర్తిగా నిర్వీర్యం చేయాలని నెతన్యాహు పట్టుదల. అయితే వెనెజువెలాలో మాదిరిగా ఇరాన్‌లో తమకు అనుకూలమైన నాయకులతో ప్రభుత్వాన్ని నెలకొల్పేందుకు ట్రంప్ ప్రాధాన్యమిస్తున్నారు. ఇరాన్ చమురు క్షేత్రాలపై సౌత్‌పార్స్ గ్యాస్ ఫీల్డ్ తరహా దాడులను మళ్లీ చేయబోమని, అయితే ఇరాన్ భూభాగాలను ఆక్రమించుకునేందుకు పూనుకోవాలని నెతన్యాహు డిమాండ్ చేస్తున్నారు. ఆయన అభీష్టం నెరవేరితే యుద్ధం పశ్చిమాసియాలోని సకల దేశాలకూ విస్తరించడం ఖాయం. గాజా యుద్ధం ప్రారంభమైన నాటినుంచీ నెతన్యాహు దౌర్జన్య విధానాలను అమెరికా అధ్యక్షుడు సమర్థిస్తూ వస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించడానికి ముందు ట్రంప్ చాలాసార్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రితో ఫోన్‌లోనే కాకుండా ముఖాముఖీగా కూడా మంతనాలు జరిపారు. వీటి ఫలితంగానే ఫిబ్రవరి 28న ఇరాన్‌పై యుద్ధాన్ని ప్రారంభించాలని ఇద్దరూ నిర్ణయించారు. ఇరాన్ సర్వోన్నత నేత అలీ ఖమెనీ ఫిబ్రవరి 28న టెహ్రాన్‌లోని తన నివాసంలో ప్రభుత్వ, సైనిక దళాల ఉన్నతాధికారులతో సమావేశమవనున్నారని సీఐఏ, ఇజ్రాయెల్ గూఢచార వర్గాలు పసిగట్టాయి. సరిగ్గా ఆ సమావేశం జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్ క్షిపణి దాడులు ప్రారంభించింది. తొలిరోజునే ఖమేనీ, ఇతర ఉన్నతాధికారులు మరణించారు. ఖమేనీ మరణం యుద్ధాన్ని ఆ తొలి క్షణంలోనే తీవ్రతరం చేసింది. నిజానికి ఫిబ్రవరి 28కి రెండు రోజుల ముందే అమెరికా, ఇరాన్ మధ్య చర్చల్లో సానుకూల స్థితి నెలకొన్నట్టు గట్టి సాక్ష్యాధారాలు ఉన్నాయి. అణు ఒప్పందానికి దోహదం చేసేలా ఇరాన్ అనేక షరతులకు సమ్మతించిందని బ్రిటన్ జాతీయ భద్రతా సలహాదారు జోనాథన్ పోవెల్ చెప్పినట్టు వార్తలు వెలువడ్డాయి. అయితే ట్రంప్, స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్‌లు నెతన్యాహు వాదనలకే ప్రాధాన్యమిచ్చారు. రెండు రోజుల అనంతరం ఎటువంటి హెచ్చరిక లేకుండా చర్చలకు అర్ధాంతరంగా స్వస్తి చెప్పి ఈ యుద్ధాన్ని ప్రారంభించారు! బెంజమిన్ నెతన్యాహు ఈ కాలపు యుద్ధోన్మాదులలో అగ్రేసరుడు. తనను తాను నోబెల్ శాంతి పురస్కారానికి ప్రతిపాదించుకున్న డోనాల్డ్ ట్రంప్ సైతం యుద్ధ పిపాసిగా పరిణమిస్తున్నాడు. వెనెజువెలా మాదిరిగానే క్యూబాను కూడా దాసోహం చేసుకునేందుకు ఆయన ఆరాటపడుతున్నాడు. నెతన్యాహు తనను తాను 'మిస్టర్ సెక్యూరిటీ'గా అభివర్ణించుకుంటున్నారు. 7 అక్టోబర్ 2023 విపత్తు--ఇజ్రాయెలీలపై హమాస్ అమానుష దాడిని పసిగట్టి నివారించలేకపోయిన నెతన్యాహు ఇజ్రాయెల్ మనుగడను కాపాడగలిగే ఏకైక నాయకుడిని తానేనంటూ 'మిస్టర్ సెక్యూరిటీ'గా చలామణీ అవుతున్నారు. వచ్చే అక్టోబర్‌లో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్ తన చేతుల్లో భద్రంగా ఉంటుందని చెప్పుకుంటున్నారు. మరోపక్క, ఆయన ఏకపక్షంగా లెబనాన్, యెమెన్, సిరియా, ఇరాక్‌లపై దాడులు చేశారు. పాలస్తీనియన్ల అస్తిత్వాన్ని తుడిచిపెట్టేందుకు గాజాలో మారణకాండకు పాల్పడ్డారు. గత జూన్‌లోను, మళ్లీ ఫిబ్రవరిలోను ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లాడు. ఈ చర్యలతో ఆయన ఇజ్రాయెల్‌కు శాశ్వతమైన భద్రతను సమకూర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు. స్వీయ రాజకీయ ప్రయోజనాలకే ఆయన నిత్యం కలహశీలతతో వ్యవహరిస్తున్నారు. గాజాలో హమాస్‌ను పూర్తిగా నిర్మూలిస్తానని శపథం చేసిన నెతన్యాహు హింసోన్మాదానికి 70 వేల మందికి పైగా పాలస్తీనియన్లు బలయ్యారు. లెబనాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇరాన్ అనుకూల సంస్థ హెజ్బొల్లాను అంతమొందించేందుకు నెతన్యాహు జరిపిన దాడుల్లో ఇప్పటికే పది లక్షల మందికి పైగా లెబనీస్ ప్రజలు నిర్వాసితులయ్యారు.

# 25న కళా ప్రవీణ పురస్కారాలు ప్రధానోత్సవం ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25 సాయంత్రం విశాఖ జిల్లాకు చెందిన ప్రముఖ కళాకారులకు కళాప్రవీణ పురస్కారాలను ప్రధానం చేస్తున్నట్లు సంస్థ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు కే.జనార్దన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వి.జె.ఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా విశాఖ జిల్లాలోని అత్యంత ప్రతిభావంతులైన కళాకారులు, సీనియర్ కళాకారులను గౌరవిస్తూ పురస్కారాలను ప్రధానం చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమంలో డాక్టర్ ముమ్మాజి శేఖర్ (సుప్రీం శేఖర్) మ్యూజిక్ డైరెక్టర్, సింగర్, సరగడ చిన్నారెడ్డి (జానపద కళాకారుడు) హెచ్.జే. బేగం (సంధ్య ప్రియదర్శిని) రంగస్థలం కళాకారిణి, డాక్టర్. తాళ్లపాక సందీప్ కుమార్ (శాస్త్రీయ నృత్య దర్శకులు) ఎస్.కె.అన్వర్ భాష (మెజీషియన్) బండారు వెంకట్ (సీనియర్ కొరియోగ్రాఫర్) పైలా స్వప్న (వ్యాఖ్యాత) ఆర్.ఇందిరా(డాన్స్ కాస్ట్యూమ్స్ మేకర్, పెందుర్తి) బి.మౌనిక పట్నాయక్ (యువ నృత్య దర్శకురాలు) డి.స్నేహిత (అంతర్జాతీయ బహుభాషా నృత్య కళాకారిణి) కే.బాలకృష్ణ (బాలు) వెస్ట్రన్ కొరియోగ్రాఫర్, సిరియాల యామిని (జానపద నృత్య కళాకారిణి) దంగేటి వెంకట గోపినాథ్ (నృత్య శిక్షకులు) సాతే ఉమాదేవి రమణ (గాయకులు)లను కళా ప్రవీణ పురస్కారాలతో సత్కరిస్తున్నామని గంట్ల శ్రీను బాబు,జనార్దన్ తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రతిబా వంతులైన కళాకారులను సత్కరించుకోవడం అభినందనీయమన్నారు. కళాకారుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కళాకారులతో బహు భాషా నృత్యాలు, సుప్రీం శేఖర్, రంజిత, జానకి, జనార్ధన్, లక్ష్మీ సాత్వికల సంగీత విభావరి, నృత్య భారతి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, స్వర్ణ బృందంతో కోలాటం, సందీప్ బృందం చే శాస్త్రీయ జానపద నృత్యాలు, ఇంద్రజాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్, ఇంటర్నేషనల్ ఫోక్లోర్ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, బ్రహ్మ కుమారి బి.కె.రామేశ్వరి, శివజ్యోతి, కే.రమణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ పోస్టర్‌ను అతిధులు ఆవిష్కరించారు.

# రూ. 80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అక్కయ్యపాలెం సచివాలయ ఉద్యోగి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో అక్కయ్య పాలెం సచివాలయం 125 లలితా నగర్ సచివాయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 80 వేలు లంచం తీసుకుంటూ ఉండగా వార్డు ఎడ్యుకేషన్ కం డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ పైలా రాజేష్‌ను సచివాలయం లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లలితా నగర్‌లో నివాసం ఉంటున్న ద్వారాపురెడ్డి గంగ రాజ్యం అతని కుమారుడు గణేష్‌కి రాసిన స్థిరాస్తి సెటిల్‌మెంట్ డీడ్ ప్రాసెస్ చేయడానికి 90వేలు లంచం డిమాండ్ చేయగా 80వేలకు ఒప్పందం కుదిరింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని గణేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీనితో రాజేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, కోర్ట్‌లో హాజరు పరచనున్నారు. ఈ దాడుల్లో డిఎస్పీలు రమణ మూర్తి, హర్షిత, సిఐలు శ్రీనివాస్, వెంకటరావు సిబ్బంది పాల్గొన్నారు. 1064 టోల్ ఫ్రీ ద్వారా ఏసీబీని సంప్రదించవచ్చు అని అధికారులు తెలిపారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సమాజ సేవ ధ్యేయంగా ముందుకు వెళ్తూ, నిర్విరామంగా ఎన్నో సేవా కార్యక్ర మాలను చేపడుతూ, ఎంతోమందికి బాసటగా నిలుస్తున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మరొక కుటుంబానికి అండగా నిలిచారు. 34 వ వార్డు అల్లిపురం పరిధిలోని చలువతోట ప్రాంతంలో మృతి చెందిన ఎన్.రాజు అంత్యక్రియల కోసం డాక్టర్ కందుల నాగరాజు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానని తెలియజేశారు. ఏ అవసరం వచ్చినా, ఎటువంటి సమస్యలు ఎదురైనా సరే తనను కలవాలని, వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి, ఆ కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలను అందజేస్తానని వెల్లడించారు. తన వార్డు పరిధి మాత్రమే కాకుండా దక్షిణ నియోజకవర్గం మొత్తం ప్రజలకు తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని చెప్పారు. సేవే దైవంగా భావిస్తూ, ప్రజలకు తన పరిధి మేరకు సహాయం చేయడమే తనకు తెలుసని తెలిపారు. అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనేది నా ఆకాంక్ష అన్నారు. తాను ఇతరులకు చేసే సాయం ఎప్పుడు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బుజ్జి పాల్గొన్నారు.

# దొమ్మేటి వెంకటరెడ్డి జీవితం ప్రతి ఒక్క శెట్టిబలిజ యువతకు స్ఫూర్తిగా ఆదర్శంగా నిలుస్తుంది : జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి

**అమలాపురం, (రాజధాని వార్తలు):** శెట్టిబలిజలను ఐక్యం చేసి గౌరవం, సమాజంలో ప్రత్యేక స్థానం, జాతికి ఔన్నత్యాన్ని తీసుకు రావడానికి కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి జీవితం ప్రతి ఒక్క శెట్టిబలిజ యువతకు స్ఫూర్తిగా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి అన్నారు.కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలను అధికారికంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నిర్వహించారు. దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజల ఆత్మగౌరవానికి ప్రభుత్వ గౌరవం అందించే దిశగా ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం అత్యంత ప్రశంసనీయమన్నారు. శెట్టిబలిజ సమాజం శెట్టిబలిజ జాతిపిత, విద్యాధాత చైతన్య దీప్తి దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా వారి పేరుతో శెట్టి బలిజి సంఘ ప్రతినిధులు గౌరవ పూర్వక వందనం తెలిపారు. 1853 మార్చి 23న కోనసీమలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించారని 19వ శతాబ్దంలోనే అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధి, ఐక్యత కోసం శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, గాంధీజీ కంటే ముందే వయోజన విద్య, హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడన్నారు. అమలాపురం హై స్కూల్ సెంటర్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో




దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, మాజీ ఎంపీ చింతా అనురాధ, చెల్లిబోయిన శ్రీనివాసరావు, రెడ్డి సత్య నాగేంద్ర మణి, మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి, సంసానీ బుల్లి నాని, మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి భరత్ భూషణ్, వాసర్ల వెంకన్న, చిట్టూరు పెదబాబు, కూడిపూడి త్రినాథ్, గుత్తుల చిరంజీవి, దొమ్మిటి రాము, వాసర్ల సుబ్బారావు, చెల్లిబోయిన నాని, అంబిక శ్రీను, దంగేటి సన్నీ, దొంగ చిన్ని,షేక్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం

### - క్వాయర్ మేట్లతో పెరగనున్న రోడ్ల నాణ్యత
### - యెంట్రుకోనలో క్వయర్ మ్యాట్ బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అల్లవరం, (రాజధాని వార్తలు):** గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అల్లవరం మండలం యెంట్రుకోనలో క్వయర్ మ్యాట్ (కొబ్బరి పీచు మేట్) సాంకేతికతతో నూతనంగా నిర్మించిన బీటీ రహదారిని ఆయన ప్రారంభించారు. కొబ్బరి పీచుతో తయారు చేసిన మ్యాట్లను ఉపయోగించి నిర్మించే రోడ్లు అత్యంత మన్నిక కలిగి ఉంటాయని భారీ వర్షాలకు దెబ్బతినకుండా ఎక్కువ కాలం నిలుస్తాయని అన్నారు. కోనసీమలో సమృద్ధిగా లభించే కొబ్బరి పీచు సాంకేతికతను రోడ్ల నిర్మాణంలో వాడటం వల్ల పర్యావ రణానికి మేలు జరగడమే కాకుండా రోడ్ల నాణ్యత పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడ విజన్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి తారు, రోడ్లు, సిమెంట్ రోడ్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రహదారుల నిర్మించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజలకు సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు, పశ్చిమాల ఏడుకొండలు, తోలేటి నానాజీ, అల్లవరం మండల కూటమి నాయకులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిముట్లు ఉపయోగించుకోవాలి

### - రైతన్న మీకోసంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగనాగ్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లను రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో అందించనున్నందున రైతులు వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయక వ్యవసాయాన్ని పొందాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో సోమవారం "రైతన్న మీకోసం" కార్యక్రమంలో రంగనాగ్, కాకినాడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె దుర్గాలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాగ్ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దానికి గానూ అనేక పథకాలను అమలు చేస్తూ రైతు కష్టాన్ని పరిష్కరిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గిట్టుబాటు ధర, రవాణా చార్జీలు, ఇన్పుట్ సబ్సిడీలు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులు సరఫరా, సాగునీరు వంటి వంటి వసతు లతో పాటు రైతన్న భరోసా, అన్నదాత సుఖీభవ పథకాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఏడి దుర్గాలక్ష్మి మాట్లాడుతూ "ప్రీ మాన్యూన్ డ్రై సొయాలింగ్" ద్వారా 365 రోజులకు పంటలకు భూమిని సిద్ధం చేసే విధానం అత్యంత ప్రధాన మైనదని అన్నారు. దానికి రైతులు సహకరించాలన్నారు. మండల వ్యవసాయాధికారి వి మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతులకు పత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అందుగుల మణికుమారి, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, అందుగుల జార్జి చక్రవర్తి, సర్పంచి చీకట్ల వెంకటేష్, ఎఈవోలు రూప, శాంతి, వ్యవసాయ సహాయకులు అభిషేక్, గ్రామ పరిధిలోని రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాధితునికి రమణారావు ఆర్థిక సాయం

**ఉప్పలగుప్తం, (రాజధాని వార్తలు):** ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం పంచాయతీ బడుగువారి పేటకు చెందిన పండు సూర్య ప్రకాష్‌కు ఇటీవల జరిగిన ప్రమాదంలో వెన్నెముకకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సూర్య ప్రకాష్‌కు అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆర్థిక సహాయం అందించారు. సూర్య ప్రకాష్ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో తన వంతు సహాయార్థం ఫౌండేషన్ సభ్యులచే సూర్య ప్రకాష్‌కు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావుకు సూర్య ప్రకాష్ అతని తండ్రి నాగరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండు చిరంజీవి, కుంచే మోహన్, కుంచే రాజేష్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమెల్లి శ్రీను, పరమట రాజేష్, విప్పర్తి రమేష్ పాల్గొన్నారు.

# గ్లామర్ క్వీన్ శోభిత... ఎల్ కవర్‌పై కొత్త స్టైల్‌తో సందడి!




గ్లోబల్ బ్యూటీ శోభిత ధూళిపాళ్ల మరోసారి ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వేదికపై తన ముద్ర వేసింది. ప్రతిష్టాత్మకమైన 'ఎల్' మ్యాగజైన్ 'ది ఆర్ట్ ఇష్యూ' కోసం కవర్ స్టార్‌గా మారి అందరి దృష్టిని ఆకర్షించింది. తనదైన స్టైల్, గ్రేస్ మరియు అదిరిపోయే యాటిట్యూడ్‌తో శోభిత చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా మెప్పిస్తున్న ఈ బ్యూటీ గురించి మరిన్ని విశేషాలు ఇప్పుడు చూద్దాం. మ్యాగజైన్ కవర్‌పై మెరుపులు: ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్ మ్యాగజైన్ కవర్‌పై కనిపించడం అంటే సామాన్యమైన విషయం కాదు. శోభిత ధూళిపాళ్ల తన అద్భుతమైన పర్సనాలిటీతో ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఈ షూట్‌లో ఆమె ధరించిన అవుట్ ఫిట్స్, ఆమె ఇచ్చిన పోజులు చాలా ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ సెన్స్‌తో కూడా శోభిత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుందని ఈ కవర్ పేజీ చూస్తే అర్థమవుతోంది. ఆమె కళ్లలో ఉన్న తీక్షణత, ధరించిన హై-స్లిట్ డ్రెస్ ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. శోభిత కేవలం గ్లామర్ డాల్‌గా మిగిలిపోవడానికి ఇష్టపడదు. ఆమె ఎంచుకునే పాత్రలు చాలా లోతుగా, ఆలోచింపజేసేలా ఉంటాయి. "మహిళలు విభిన్నమైన మనస్తత్వాలను కలిగి ఉన్నప్పుడే వారు చాలా ఆసక్తికరంగా కనిపిస్తారు" అని ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపింది. అంటే కేవలం తెరపై కనిపించడం కోసమే కాకుండా, పాత్రలో లీనమై నటించడం తన నైజమని ఆమె చెప్పుకొచ్చింది. 'మేడ్ ఇన్ హెవెన్', 'గూఢచారి', 'మేజర్' వంటి చిత్రాలు ఆమె నటనలోని వైవిధ్యాన్ని ఇప్పటికే చాటిచెప్పాయి. ఈ షూట్ థీమ్ 'ఆర్ట్' కావడంతో, శోభిత తనలోని కళాత్మక కోణాన్ని ఆవిష్కరించింది. తన జీవితంలో క్యూరియాసిటీ అనేది తనను ముందుకు నడిపించే దారి అని ఆమె తెలిపింది. సినిమా అయినా, ఫ్యాషన్ అయినా అందులో కొత్తదనాన్ని వెతకడం ఆమెకు అలవాటు. ఫ్యాషన్ అనేది కేవలం బట్టలు వేసుకోవడం మాత్రమే కాదని, అది ఒక రకమైన భావ వ్యక్తీకరణ అని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె ఫోటోషూట్‌లు ఎప్పుడూ రొటీన్‌కు భిన్నంగా, చాలా స్పెషల్‌గా ఉంటాయి. శోభిత ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేప టికే అభిమానుల నుంచి భారీ స్పందన లభించింది. ఇక ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమెకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి పవర్‌ఫుల్ ఫోటోషూట్‌తో రావడం ఆమె ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ అని చెప్పాలి. కేవలం మన దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో శోభిత క్రేజ్ పెరుగుతోందనడానికి ఈ ఎల్ మ్యాగజైన్ కవర్ ఒక నిదర్శనం.

# జాన్వీ.. టాలీవుడ్‌లో ఇలా..




టాలీవుడ్‌లో అతిలోక సుందరిగా చిరస్థాయిగా నిలిచిన శ్రీదేవి రేంజ్‌కు ఆమె కుమార్తె, యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ చేరుకుంటుందా? అనే చర్చ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు తెలుగు సహా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని తన అందం, అభినయంతో శాసించిన శ్రీదేవి వారసత్వాన్ని జాన్వీ కపూర్ కొనసాగించగలదా అనే ప్రశ్న అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. శ్రీదేవి 1970లో మా నాన్న నిర్దోషి చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, 1978లో వచ్చిన పదహారేళ్ల వయసుతో స్టార్ డమ్ అందుకున్నారు. అనంతరం ఆమె వెనక్కి తిరిగి చూసుకోకుండా వరుస విజయాలతో టాప్ ప్లేస్‌లో నిలిచారు. తెలుగులో దాదాపు 100కి పైగా చిత్రాల్లో నటించిన ఆమె.. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు వంటి దిగ్గజాల సరసన సందడి చేశారు. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్ సహా పలువురు సీనియర్ స్టార్ హీరోలతో నటించి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి, వేటగాడు, ప్రేమాభిషేకం, కార్తీక దీపం, క్షణం క్షణం వంటి చిత్రాలు ఆమెను టాప్ ప్లేస్ కు చేర్చాయి. ఇక ఇప్పుడు జాన్వీ కపూర్ తన కెరీర్‌ను అదే స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆ విషయంపైనే ఇప్పుడు చర్చ జరుగుతోంది. బాలీవుడ్‌లో ఇప్పటికే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్‌పై పూర్తి దృష్టి సారించినట్లు అర్థమవుతోంది. తెలుగులో ఆమె తొలి చిత్రం దేవర కాగా.. అందులో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి మంచి గుర్తింపు అందుకుంది. డెబ్యూతో హిట్ కూడా సాధించారు. ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది చిత్రంలో కూడా జాన్వీ హీరోయిన్‌గా ఎంపిక కావడం విశేషం. దేవర షూటింగ్‌లోనే ఆఫర్ రావడం గమనార్హం. పెద్ది మూవీ ఇప్పుడు విడుదలకు సిద్ధమవుతుండగా, టాలీవుడ్‌లో ఆమెకు అవకాశాలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. అయితే జాన్వీ కపూర్ భవిష్యత్తులో మరిన్ని పాన్ ఇండియా స్టార్ హీరోలతో పని చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా అల్లు అర్జున్, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో నటించాలని ఆమె ఆసక్తి చూపుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది.

ఇప్పటికే అల్లు అర్జున్‌తో ఓ ప్రాజెక్ట్ పై చర్చలు జరుగుతున్నాయని, దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రంలో జాన్వీ కనిపించనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ టాలీవుడ్‌లో తన ప్లేస్‌ను స్ట్రాంగ్‌గా మార్చుకోవాలని జాన్వీకపూర్ కృషి చేస్తోంది. అయితే శ్రీదేవి రేంజ్‌కు చేరుకోవడం అంత సులభం కాదని చెప్పాలి. అయినప్పటికీ సరైన కథలు, పాత్రలు ఎంచుకుంటూ ముందుకు సాగితే జాన్వీ కూడా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉందని చెప్పొచ్చు.

# అల్లు శిరీష్‌కి అరుదైన గుర్తింపు!



మెగా హీరో అల్లు శిరీష్ ఎట్టకేలకు ఓ ఇంటివాడు అయ్యాడు. తన ప్రేయసి నయనికా రెడ్డితో కలిసి ఆయన వివాహ బంధంలోకి అడుగు పెట్టారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ జంటకు ఒక అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ 'మానిఫెస్ట్' కవర్ పేజీపై ఈ క్రేజీ కపుల్ మెరిశారు. అయితే పెళ్లికి కొన్ని రోజుల ముందు జరిగిన ఈ ప్రత్యేక ఫోటోషూట్.. ఇప్పుడు వివాహం అనంతరం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఈ జంట అరుదైన గుర్తింపును సొంతం చేసుకొని అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. అలా మళ్లీ వార్తల్లో నిలిచిన వీరిద్దరికి సంబంధించిన కొన్ని విషయాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా వీరిద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది? జిమ్ పరిచయం కాస్తా పెళ్లి పీటల వరకు ఎలా వెళ్ళింది? అన్న ఆసక్తికర విషయాలు ఈ కవర్ స్టోరీలో ప్రచురించారు. ఆ వివరాలు ఇలా వున్నాయి.. జిమ్ పరిచయం.. మెల్లగా చిగురించిన ప్రేమ: అల్లు శిరీష్, నయనికలది మొదటి చూపులోనే పుట్టిన ప్రేమ కాదు. ఇది చాలా నెమ్మదిగా, ఒక పద్ధతి ప్రకారం మొదలైన 'స్లో బర్న్' రోమాన్స్ అని శిరీష్ స్వయంగా వెల్లడించారు. వాస్తవానికి వీరిద్దరూ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి పెళ్లి కుదిరిన సందర్భంలో నితిన్, ఆయన భార్య షాలిని ఇచ్చిన పార్టీలో కలిశారు. ఆ తర్వాతే వీరిద్దరూ ఒకే జిమ్‌లో కలిసేవారట. నిజానికి నయనికను కలవాలనే ఉద్దేశంతోనే శిరీష్ తన జిమ్‌ను కూడా మార్చుకున్నారట. అది కేవలం ఒక యాదృచ్ఛికంగా జరిగిన కలయిక కాదు, శిరీష్ ప్లాన్ చేసిన 'జిమ్ రన్-ఇన్' అని ఆయన సరదాగా గుర్తు చేసుకున్నారు. అప్పటి నుండి వీరిద్దరూ వరుసగా డేటింగ్ చేయకపోయినా, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి చాలా సమయం తీసుకున్నారు. నయనిక ఎవరు? ఆ స్నేహం ఎలా మొదలైంది: నయనికా రెడ్డి హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ వ్యాపార కుటుంబానికి చెందిన యువతి. ఆమెకు చిత్ర పరిశ్రమతో ఎలాంటి సంబంధం లేదు. శిరీష్‌తో తన బంధం గురించి ఆమె మాట్లాడుతూ, "ఆయనతో ఉంటే చాలా ప్రశాంతంగా, సహజంగా అనిపిస్తుంది. మా మధ్య మాటలు చాలా నాచురల్‌గా సాగుతాయి" అని చెప్పుకొచ్చారు. ఇక కాలక్రమేణా ఆ స్నేహం బలపడి, ఒకరికొకరు తోడుగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ఎలాంటి ఆడంబరాలు లేకుండా, చాలా పద్ధతిగా వీరి బంధం పెళ్లి వరకు రావడం విశేషం. ఈ జంట ప్రేమ విషయంలో కుటుంబ సభ్యులు ఒక అడుగు ముందే ఉన్నారట. మార్చి 2026లో వీరి నిశ్చితార్థం మరియు ప్రీ-వెడ్డింగ్ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో అల్లు అర్జున్ మరియు ఇతర మెగా ఫ్యామిలీ సభ్యులు సందడి చేశారు.

# మెగాస్టార్ నెక్స్ట్ టార్గెట్ 500 కోట్లే!



సీనియర్ హీరోల్లో మెగాస్టార్ చిరంజీవి సరికొత్త రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా విడుదలైన మన శంకర వరప్రసాద్ గారు బాక్సాఫీస్ వద్ద ఏకంగా 400 కోట్ల వసూళ్లను రాబట్టి మెగా స్టామినాను మరోసారి చాటి చెప్పింది. దీంతో చిరంజీవి కెరీర్‌లో ఇదే టాప్ గ్రాసర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన ఉత్సాహంతో మెగాస్టార్ తదుపరి చిత్రాల లక్ష్యం 500 కోట్ల మార్కుగా ఫిక్స్ అయింది. వయసుతో సంబంధం లేకుండా యువ హీరోలకు పోటీనిస్తూ చిరంజీవి చేస్తున్న ప్రయోగాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రంలో చిరు కామెడీ టైమింగ్, మేనరిజమ్స్ ప్రేక్షకులను మెప్పించడంతో వసూళ్ల వర్షం కురిసింది. 400 కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఒక సీనియర్ హీరోకు సామాన్యమైన విషయం కాదు. మెగాస్టార్ మాత్రం ఇక్కడితో ఆగరు. రాబోయే చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని సంచలనాలపైనా అన్నయ్య గురి ఉంటుంది. ఈ నేపథ్యంలో అందరి దృష్టి చిరంజీవి నటిస్తోన్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ విశ్వంభర పైనే ఉంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోన్న ఈ చిత్రం మెగాస్టార్ కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాగా ఇప్పటికే హైలైట్ అవుతోంది. బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అత్యున్నత స్థాయిలో విఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమాకున్న క్రేజ్, మేకింగ్ వాల్యూస్ చూస్తుంటే ఇది ఈజీగా 500 కోట్ల మార్కును అందుకుంటుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం విశ్వంభర గ్రాఫిక్స్ పనుల కారణంగా కొంత ఆలస్యమైనా? జులై 2026లో విడుదలయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జులై 24వ తేదీకి మెగాస్టార్ కెరీర్‌లో ఇంద్ర రిలీజ్ సెంటిమెంట్ ఉండటంతో అదే రోజున ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో పాటు చిరంజీవి - శ్రీకాంత్ ఓదెల, బాబీ కొల్లిల కాంబినేషన్‌లో రాబోయే సినిమాలు కూడా వందల కోట్లవ వసూళ్ల టార్గెట్‌తోనే సెట్స్ పైకి వెళ్తున్నాయి. మొత్తానికి మెగాస్టార్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బాక్సాఫీస్ చక్రవర్తిగా ఏకఛత్రాధిపత్యం వహిస్తున్నారు. 400 కోట్ల రికార్డుతో మొదలైన ఈ ప్రస్థానం విశ్వంభరతో 500 కోట్ల మైలురాయిని చేరుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. త్వరలోనే బాబి దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. ఈ సినిమాతో పాటు శ్రీకాంత్ ఓదెల ప్రాజెక్ట్‌ను కూడా పట్టాలెక్కించాలని చిరంజీవి ప్లాన్ చేస్తున్నారు.

# శశి యాదవ్ పేరు చుట్టూ భూదానం బోర్డు భూమి వ్యవహారం ఆందోళనకర పరిణామాలు



**కాకినాడ, (రాజధాని వార్తలు):** కృష్ణనగర్, బ్యాంక్ కాలనీ వెనుక ఉన్న భూదానం బోర్డు భూమి వ్యవహారంపై ఆందోళనకరమైన సమాచారం బయటకు వచ్చింది. శశి యాదవ్ అనే ఒక ఎన్ఆర్ఐ పవన్ కళ్యాణ్ పేరు ఉపయోగిస్తూ కలెక్టర్‌ని కలిసినట్లు సమా చారం. తనకు పవన్ కళ్యాణ్‌తో నేరుగా పరిచయం ఉందని చెప్పుకుంటూ, కొంతమంది బ్రోకర్ల నుండి అడ్వాన్స్‌లు తీసుకుని, ఆ భూమి కాగితాల జిరాక్స్‌లు ఇచ్చి సెటిల్ చేస్తానని చెప్పినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇది మాత్రమే కాకుండా, తాను ప్రభావం ఉన్న వ్యక్తినని చూపించుకోవడానికి గ్రామాల నుంచి ప్రజలను ఆటోల్లో తీసుకు వచ్చి, పిఠాపురం నియోజక వర్గంలో తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించినట్లు సమాచారం. ఈ పరిణామాలన్నీ గమనించిన తర్వాత, జనసేన కార్యకర్తలలో చాలా మంది ఇది ఏదో అనుమానాస్పద వ్యవహారం అని భావించి దూరంగా ఉంటున్నారని కూడా వినిపిస్తోంది.

# కుడిపూడి మరణం పార్టీకి తీరని లోటు

## - జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్



**ఆలమూరు, (రాజధాని వార్తలు):** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెదపళ్ల జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు కుడుపూడి దుర్గాప్రసాద్ అకాల మరణం పార్టీకి తీరని లోటని కొత్తపేట నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. దుర్గాప్రసాద్ మృతి చెందినట్లు తెలిసిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. పార్టీకి ఎంతో అండదండగా ఉండే దుర్గాప్రసాద్‌లాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతికి బండారు శ్రీనివాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దుర్గ ప్రసాద్ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

# సబ్ జైల్ సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎన్.శ్రీలక్ష్మీ సోమవారం సందర్శించి ముద్దాయిల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా ముద్దాయిలకు భోజనాలు, మంచినీరు, గృహ వసతు లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కె.రమణబాబు, అడ్వకేట్ గణేష్, పారా లీగల్ వాలంటీర్ కె.నానిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

## - నాయకులు, కుల పెద్దల సమిష్టి కృషి ఫలితం - కూటమి ప్రభుత్వ నిర్ణయానికి ఆలమూరులో హర్షం - కేతా రాంబాబు, మండల శెట్టిబలిజ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు గ్రామంలో శెట్టి బలిజ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర శెట్టిబలిజి కార్పొరేషన్ చైర్మన్ కుదుపూడి సత్తిబాబు, పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, అలాగే శెట్టిబలిజ కుల పెద్దలు, సంఘీయులు చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచిందని కార్యక్రమంలో పలువురు తెలిపారు. వారి సమిష్టి ప్రయత్నాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ గౌరవ ప్రదమైన నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఏం ఆర్ ఓ ఆఫీస్ రోడ్‌లోని వినాయక ఆలయం సమీపంలో ఆలమూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, మండల శెట్టిబలిజ నాయకుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అలాగే రాష్ట్ర పండుగగా ప్రకటించిన ఆనందంలో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒకరికి ఒకరు స్వీట్స్ పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కేతా రాంబాబు, మండల శెట్టిబలిజ నాయకులు మాట్లాడుతూ "దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజ సమాజ అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు. ఆయన ఆశయాలు, సేవలు నేటి తరాలకు ప్రేరణ. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం సమాజానికి గౌరవం తీసుకు వచ్చే చారిత్రాత్మక నిర్ణయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, సమాజ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయుడికి నివాళులు అర్పించారు. కార్యక్రమం భక్తి, గౌరవభావాలతో కొనసాగింది. దొమ్మేటి వెంకటరెడ్డి సేవలు శెట్టిబలిజ సమాజ చరిత్రలో చిరస్థాయిగా నిలిచే విధంగా ఉండటంతో, ఆయనను ప్రతి ఏడాది జయంతి సందర్భంగా స్మరించుకోవడం సమాజం యొక్క బాధ్యతగా పలువురు అభిప్రాయపడ్డారు.

# భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్‌ల ఆశయాలను కొనసాగించాలని డివైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక నువ్వులగుంట వీధిలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి తైనాల శ్రీను, తాడిశెట్టి గంగ, కూనిరెడ్డి నరసింహమూర్తి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23 సం.ల వయసులో స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహాజీవి భగత్సింగ్ జని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగల అరుణ్, అప్పన్న, మరిడయ్య, వీర్రాజు, సుబ్బలక్ష్మి, శ్రీను, క్రాంతి, పవన్ కుమార్, పలువురు పాల్గొన్నారు.

# రైతుల పోరాటానికి ఆలమూరు టీడీపీ నాయకుల మద్దతు



**పెదపళ్ళ, (రాజధాని వార్తలు):** రైతుల వద్ద నుంచి ఓఎన్జిసి వారు భూములు తీసుకుని నగదు చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్న క్రమంలో రైతులు చేపట్టిన రిలే దీక్షకు ఆలమూరు తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూములు తీసుకుని 3 ఏళ్లుగా డబ్బులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఓఎన్జిసి అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం స్పందించి నగదు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్, రావాడ సత్తిబాబు, ఈదల నల్లబాబు, రామానుజుల శేషయ్య, చీపురుపల్లి గణేష్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మా భూముల్లో నిర్మాణాలు ఆపండి...మా డబ్బులు ఇవ్వండి

## - ఓఎన్జీసీ అన్యాయాలపై రైతుల రిలే దీక్ష





**పెదపళ్ళ, (రాజధాని వార్తలు):** ఓఎన్జిసి గ్యాస్ కలెక్షన్ సెంటర్ మండపేట పరిధిలో పెదపళ్ళ రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన పొలాలకు నగదు చెల్లించకుండానే ఓఎన్జీసీ సదరు స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదపళ్ల మండపేట గ్యాస్ కలెక్షన్ సెంటర్ ఓఎన్జీసీ సైట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. వెంటనే పనులు నిలిపివేయాలని నినాదాలు చేశారు. తమకు రావలసిన నగదును చెల్లించకుండా తమ ఆస్తుల్లో పెత్తనం చెలాయించడం సరికాదన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తికాకుండానే తమ భూములపై అజమాయిషీ చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మూడేళ్లుగా ఓఎన్జీసీ చుట్టూ తిరుగుతున్నా, కలెక్టర్, ఆర్డీవోలకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. సోమవారం రిలే దీక్ష చేపట్టారు. ఓఎన్జీసీ స్పందించే వరకు రిలే దీక్ష కొనసాగుతాయని తెలిపారు. ఓఎన్జీసి అధికారులు తక్షణమే స్పందించి తమకు రావలసిన నగదును తమకు చెల్లించాలన్నారు. రిలే దీక్షలు చేపట్టిన రైతులకు ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు రైతులకు తక్షణమే నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి పాపారావు, అల్లూరి సత్యనారాయణ, శ్రీని శ్రీధర్, కంచర్ల వెంకటేశ్వరరావు, సలాది కృష్ణమూర్తి, వైట్ల జనార్ధన ప్రకాష్, ప్రసన్న, బొబ్బా ఏసుబాబు, అల్లూరి కృష్ణవేణి, అనంతలక్ష్మి, ప్రవల్లిక, డి ఉమా మహేశ్వరి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి స్థలాలను డంపింగ్ యార్డ్‌గా మార్చిన కూటమి ప్రభుత్వం - వైసీపీ ఆగ్రహం





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం నవబు పేట గ్రామంలో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్యాయ విధానాలపై వైసీపీ నేతలు, గ్రామస్థులు, మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు సుమారు 72 మందికి ఇంటి స్థలాలుకేటాయించగా, ప్రస్తుతం ఆ భూములను డంపింగ్ యార్డ్‌గా ఉపయోగించడం పేదలపై జరిగిన పెద్ద అన్యాయమని విమర్శించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆలమూరు మండల వైసీపీ కన్వీనర్ తమన శీను ఆధ్వర్యంలో నవాబు పేట సర్పంచ్ సురేఖ, రాష్ట్ర మేధావుల ఫోరం వర్గం కార్యదర్శి హరీష్,చల్లా సుబ్బయ్య, గోపు నాగేశ్వర రావు, గుత్తుల లక్ష్మణ రావు, కంపంశెట్టి శ్రీనివాస్, సింగంశెట్టి లలిత దేవి, వార్డ్ మెంబర్లు, రాష్ట్ర తదితరులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల కోసం కేటాయించిన భూములను చెత్త మైదానాలుగా మార్చడం దారుణమని, ఇది పేదల గౌరవాన్ని తుంగలో తొక్కినట్టేనని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పక్కనబెట్టి, వారి హక్కులను హరిస్తూ అన్యాయ పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. వెంటనే ఆ భూములను శుభ్రపరచి, అసలైన లబ్ధిదారులకు అప్పగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ఘటన పేదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, ప్రజలు దీన్ని గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని వైసీపీ నేతలు పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 3 అర్జీలు

## - పిజిఆర్ఎస్‌లో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ మనీష



**పెదపళ్ళ, (రాజధాని వార్తలు):** పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అసిస్టెంట్ కరెక్టర్ మనీష, సిబ్బంది సూచించారు. దీనిలో భాగంగా గంగా సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ పాల్గొని అర్జీలు స్వీకరించారు. 3 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏట మాధవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**- వావిళ్ళ గ్రామంలో 47 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం - 56 డ్వాక్రా గ్రూపులకు చెందిన 3 కోట్ల 74 లక్షల విలువైన చెక్కులను పంపిణీ - ప్రతి ఇంటి నుండి ఒక మహిళా వ్యాపారవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం - ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి 'సూపర్ హిట్' చేశాం - గత 30 ఏళ్లుగా ఎటువంటి కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమల స్థాపనకుకృషి చేశాం - పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యం కల్పించేందుకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నాం**






**విడవలూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఅన్నారు సోమవారం విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలో 47 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ గురించి ప్రజలకు వివరించారు. వావిళ్ళ గ్రామస్తుల 15 ఏళ్ల నాటి సిసి రోడ్డు కలను 47 లక్షల వ్యయంతో నెరవేర్చామన్నారు. విడవలూరు-వావిళ్ళ కనెక్ట్ రోడ్డు పనుల కోసం 1 కోటి 30 లక్షల రూపాయలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో 52 లక్షలతో అంతర్గత రోడ్లు, 36 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెప్పారు. ఎన్నికల మేనిఫె స్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి ప్రభుత్వం 'సూపర్ హిట్' చేసిందన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార సేవలో మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని చెప్పారు. కాలువల్లో పూడికలు తీయించి ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనారోగ్య బాధితులకు పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 800 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 8 కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. గత 30 ఏళ్లుగా ఎటువంటి కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు గట్టి కృషి చేస్తున్నామని, తద్వారా ఉపాధి విప్లవం తీసుకు రాబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. సెజ్‌లో నెలకొల్పే పరిశ్రమల్లో స్థానికులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇప్పటికే పారిశ్రామికవేత్తలను కోరామని ఆమె వెల్లడించారు. యువతకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యం కల్పిం చేందుకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రత్యేక స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. ప్రతి ఇంటి నుండి ఒక మహిళా వ్యాపారవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వావిళ్ళ గ్రామంలోని 56 డ్వాక్రా గ్రూపులకు చెందిన 301 మంది సభ్యులకు స్త్రీ నిధి మరియు బ్యాంకు లింకేజి ద్వారా 3 కోట్ల 74 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. 20 నెలల కూటమి పాలనలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు, స్మశానవాటికలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న.మన్నారు. రైతులకు సకాలంలో గోనె సంచులు అందడం లేదని రవాణా సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. అధికారులు మరియు మిల్లర్లతో సమన్వయం చేసుకొని రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారులు, టీడీపి అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మెన్ అచ్యుత్ రెడ్డి, మాజీ సర్పంచ్. సమాధి శ్రీనివాసులు, బాషా యూత్ ఫౌండేషన్ చైర్మెన్ వనమాల జనార్ధన్ రావు, వావిల్ల పంచాయతీ సర్పంచ్ ఏటూరు రాజేశ్వరి బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి. వివిద శాఖ అధికారులు స్థానిక తెలుగుదేశం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు వినతుల పరిష్కారంలో వేగవంతంగా పని చేయాలి

**-పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్కు 202 వినతులు - రెవెన్యుకు సంబంధించిన 93 వినతులు**
**- పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలి : జిల్లా కలక్టరు ఎస్.రాం సుందరరెడ్డి**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పి జి ఆర్ ఎస్) మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు.

రెవెన్యూ వినతులపై ఫోకస్: అందిన మొత్తం 202 వినతుల్లో అత్యధికంగా 93 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా కలక్టరు ఎస్ రాంసుందరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో అలసత్యం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను అన్ లైను ద్వారా వెబ్ సైట్‌లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 93, డిఆర్డిఎ-17, పంచాయతీ రాజ్: 19, మున్సిపల్-23, విద్యుత్ శాఖ-3, హౌసింగు-3, డి.సి.హెచ్.ఎస్.-2, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-5, గ్రామ సచివాలయ శాఖ-4, విద్య శాఖ-3, ఇతర శాఖలు-30 వినతులు వచ్చాయి.

పి.జి.ఆర్.ఎస్. పై డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పి.జి.ఆర్.ఎస్ పురోగతిపై స్వయంగా సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. పిజిఆర్ఎస్ పై ముఖ్యమంత్రి / సి.ఎస్. ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నందున అధికారులు జాగురతతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్‌కు అందిన కాల్స్‌కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. జిల్లా యంత్రాగం జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూకి సంబంధించిన వినతులు, అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు, రైతుల వినతులపై ఆరాతీసి వెను వెంటనే పరిష్కరిస్తున్నందున ప్రజలు, రైతుల నుండి విశేష స్పందన లభిస్తున్నది. రెవెన్యు వినతులను సత్వరం పరిష్కారిస్తున్నందున ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలలో జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఇ.మురళి, కళావతి, విజయనగరం ఆర్.డి.ఒ. ఎస్. వెంకటేశ్వరరావు, చీపురుపలి, బొబ్బిలి ఆర్.డి.ఓలు, జిల్లా సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ పాణి, హౌసింగు పిడి మురలీధర్, మైక్రో ఇరిగేషను పిడి లక్ష్మీనారాయణ, జెడ్పీ సిఇఒ సత్యనారాయణ, మార్క్ ఫెడ్ మేనేజరు డి.వెంకటేశ్వరరావు, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణమ్మ, వ్యవసాయ శాఖ జె.డి.రామారావు, డి.ఎం.హెచ్.ఒ. డా.జీవనరాణి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, జిల్లా అధికారులు, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# చౌకచర్లలో ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ





**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు మండలంలోని చౌకచర్ల గ్రామామలో ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో రైతులకు వరి పంట యాజమాన్యం పద్ధతులు వివరించడం జరిగినది. వరి కోత కోయడానికి 10 రోజుల ముందు వి ఏ ఏ దగ్గర షెడ్యూల్ చేయించుకోవాలని సూచించడమైనది. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భవనాజ్ నవధాన్యాలు సాగు మరియు ఉపయోగాలు తెలియచేయడమైనది. రైతులకు ఉచితంగా సూడోమోనాస్ పంపిణీ చేయడం జరిగిందని మండలం ఏ ఈ ఓ అనూష వి ఏ ఏ చాద్వికి, పి ఎస్ షరీఫ్, రైతులు సమాధి శ్రీనివాసులు, అశోక్ రెడ్డి, మురళి వెంకయ్య, సుధీర్, సనత్ రెడ్డి, స్థానిక రైతులు ఉన్నారు.

# ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక సందర్శన

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సోమవారం గజపతినగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వై.శ్రీనివాస చౌదరి సందర్శించారు. రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరు ను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మద్యం షాపుల యజమానులతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. మద్యం షాపులు నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరిపిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ విధి విధానాల ప్రకారం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి. ఐ. జె. జనార్దన రావు, ఎస్.ఐ , తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ వర్ధంతిలో 40 మంది రక్తదానం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** భగత్‌సింగ్ సాహసం నేటి తరం యువతకు స్ఫూర్తి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ అన్నారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం సామర్లకోట అంబటి వారి వీధిలోని భగత్ సింగ్ విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు బాలం హరి, చల్లా మహేష్ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరంలో 40 మంది యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగం చిరస్మరణీయ మన్నారు. యువత డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవులు స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్ రావు, సిఐటియు జిల్లా నాయకులు బాలం శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు టీ నాగమణి, ఎస్తేర్ రాణి, ఐద్వా నాయకులు కే వరలక్ష్మి, ఎస్ కే ఫాతిమా, కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, పవన్, కరణం శ్రీనివాసరావు, కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీను, బత్తుల బాలాజీ, బి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్శిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్శిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# తమిళ జాలర్ల వివాదం, ధాన్య సేకరణ సమస్యలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమీక్ష





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్ర మరియు తమిళనాడు జాలర్ల మధ్య తరచూ తలెత్తుతున్న వివాదాలకు శాశ్వత పరిష్కారం కొరకు చొరవ చూపాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె తమిళ జాలర్లు అక్రమంగా ఆంధ్ర తీర ప్రాంతం వైపునకు చొరబడటం వల్ల స్థానిక జాలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ చొరబాట్లను అరికట్టేం దుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అనంతరం కోవూరు నియోజకవర్గంలో ధాన్య సేకరణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ హిమాన్షు శుక్లా మరియు మంత్రి ఆనం రామనారాయణ దృష్టికి తెచ్చారు. రైతులకు సకాలంలో గోనె సంచులు అందడం లేదని రవాణా సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన సౌకర్యాలను కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతాంగం ఎదుర్కుంటున్న తేమ శాతం సమస్యను పరిష్కరించి రైతులకు ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర కల్పించడంలో జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో నిర్వహించిన ఈ సమీక్షా సమావే శంలో ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ వివిధ శాఖ ఉన్నత అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ టీచర్ ఇంట్లో చోరీ

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట అంబటి వారి తోట వీధిలో గల విశ్రాంత ఉపాధ్యాయుడు మట్టపల్లి వెంకట్రావు ఇంట్లో భారీ చోరీ జరిగిన సంఘటన సోమవారం రాత్రి వెలుగు చూసింది. విశ్రాంత ఉపాధ్యాయుడు మట్టపల్లి వెంకట్రావు మరణించడంతో గత నెల రోజులుగా హైదరాబాదులోని తన కుమారుడి ఇంట ఆయన భార్య లక్ష్మి ఉంటున్నారు. ఈ నేపథ్యం లో సోమవారం ఇంటిని శుభ్రం చేయడానికి వచ్చిన పనిమనిషి తలుపులు తెరిచి చూడగా ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి చుట్టుపక్కల స్థానికులకు సమాచారం అందించి హైదరాబాదులో ఉన్న ఇంటి యజమాని లక్ష్మికి తెలిపింది. సమాచారం అందుకున్న సామర్లకోట సీఐ ఏ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో సంఘటనా స్థలాన్ని క్లూస్ టీం పరిశీలించారు. ఇంట్లో సుమారు 14 తులాలు బంగారం, రెండు కిలోల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితురాలు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. సంఘటన ప్రాంతాన్ని పట్టణ టిడిపి అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడు ఆడబల కుమారస్వామి పరిశీలించారు.

# స్టీల్ ప్లాంట్ పూర్వవైభవానికి కేంద్రం సహకారం :కేంద్ర మంత్రి కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ

**- 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం**

**- గత మూడు నెలలుగా లాభాల బాటలో విశాఖ ఉక్కు**






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సోమవారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లోని వివిధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ప్లాంట్ పురోగతిపై ఉన్నతాధికారులతో కలిసి వారు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మొదట పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు ప్లాంట్‌లోని కోక్ ఓవెన్ యూనిట్‌ను సందర్శించి ఉత్పత్తి ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్లాంట్ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా 27 జూన్ 2025న తిరిగి ప్రారంభించిన బ్లాస్ట్ ఫర్నేస్-3 కార్యకలాపాలను నిశితంగా పరిశీలించారు. ప్లాంట్ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో ఈ విభాగం పోషిస్తున్న కీలక పాత్రను అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్లాంట్ నూతన సీఎండీ మనీష్ రాజ్ గుప్తా మంత్రులకు స్వాగతం పలికారు. ప్లాంట్ యొక్క ప్రస్తుత ఉత్పత్తి స్థితిగతులు, సాధిస్తున్న పురోగతి మరియు భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆయన సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కుమార స్వామి మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన చర్యలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్లాంట్ చరిత్రలో 20 నెలల వ్యవధిలో కేంద్ర ఉక్కుశాఖ మంత్రి రెండు సార్లు సందర్శించటం ఇదే తొలిసారి అన్నారు. నష్టాల ఊబిలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడమే కాకుండా, దానికి ఇస్తున్న ప్రత్యేక ప్రాధాన్యతకు ఈ పర్యటనలే నిదర్శనం అన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ విజన్, సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులు హెచ్.డి. కుమారస్వామి, నిర్మలా సీతారామన్ సహకారంతో కేంద్రం అందించిన ప్యాకేజీ ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని గత మూడు నెలలుగా స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో పయనించడం శుభపరిణామం అన్నారు. ప్రధాని మోదీ 2030 నాటికి దేశంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని 300 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించాలన్నారు. ఈ లక్ష్య సాధనలో విశాఖ ఉక్కు పాత్ర కీలకం అని రాబోయే రోజుల్లో ప్లాంట్‌ను మరింత లాభాల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత అధికారులు, కార్మికులపై ఉందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించి తగిన చర్యలు తీసుకుంటామని ప్లాంట్‌ను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ మతికుమల్లి భరత్, బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, ప్లాంట్ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan